రేపటి నుంచి జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

కలెక్టర్ నాగలక్ష్మి ఎస్

విశాలాంధ్ర-విజయనగరం : ప్రజలందరినీ ఆరోగ్య వంతులుగా రూపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 30వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం, మునిసిపాలిటీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని, వీటిని జిల్లా ప్రజలంతా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ప్రతి మండలంలో రోజు విడిచి రోజు హెల్త్, వెల్‌నెస్ సెంటర్ స్థాయిలో ఈ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, పి.హెచ్.సి.ల వైద్యులతో పాటు చిన్నపిల్లలు, స్త్రీల ఆరోగ్య సమస్యలకు చెందిన వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ కు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులు ఈ శిబిరాలకు హాజరై ఆయా వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు చేస్తారని వెల్లడించారు. శిబిరాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు పద్నాలుగు రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి మందులు కూడా అక్కడే అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వైద్య పరీక్షల సందర్భంగా తదుపరి స్థాయిలో చికిత్సలు అవసరమని వైద్యులు సిఫారసు చేసినట్లయితే అటువంటి వారికి వ్యాధి పూర్తిగా నయం అయ్యే వరకు వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ ద్వారా తదుపరి చికిత్స అందించేలా జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ అధికారి, ఆ ప్రాంత వైద్యాధికారి నిరంతరం పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఆరోగ్య సురక్ష శిబిరాలకు వైద్య సహాయం నిమిత్తం వచ్చే అవకాశం వున్నందున, శిబిరానికి వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడా గందరగోళానికి, రద్దీకి తావులేకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రసూతి మహిళలు, బాలింతలు, చిన్నపిల్లలు, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడే వారు ఈ శిబిరాల్లో పరీక్షలు చేయించుకునేందుకు వస్తున్నందున వారికి శిబిరాల్లో వేచి వుండేందుకు కుర్చీల ఏర్పాటు, నీడనిచ్చేలా టెంట్ల ఏర్పాటు, వైద్య పరీక్షలు పూర్తిచేసుకునేంత వరకు కొంత సమయం పట్టే అవకాశం వున్నందున తాగునీరు, అల్పాహారం అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. శిబిరాలకు వచ్చే వారికి వైద్యపరీక్షల అనంతరం అవసరమైన మందులు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఆరోగ్యశ్రీ కౌంటరు కూడా ఏర్పాటు చేయాలన్నారు. వైద్యులు రోగులకు తనిఖీలు చేసేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, రోగులంతా ఒక వరుసలో వైద్యతనిఖీలకు వెళ్లేలా వలంటీర్ల సహాయం అందించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను విశాలమైన స్థలం వున్న విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకొని త్వరగా ఇంటికి తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామంలోని ప్రసూతి మహిళలు, బాలింతలు, రక్తహీనత వున్న బాలికలు, పిల్లలను తప్పనిసరిగా శిబిరానికి రప్పించే బాధ్యతను విద్యాశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది తీసుకోవాలన్నారు. వైద్య శిబిరాలు ప్రారంభమయ్యేలోపే ఏ.ఎన్.ఎం., ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు జరిపే కార్యక్రమాన్ని శతశాతం పూర్తిచేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, అందుకు తగ్గట్లుగా సిబ్బంది, వైద్యులు ముందుగానే చేరుకొని తగిన ఏర్పాట్లు వున్నదీ లేనిదీ చూసుకోవాలన్నారు. అన్ని వైద్య శిబిరాలు జరిగే ప్రదేశాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి శిబిరానికి వచ్చే వారికి అవసరమైన సమాచారం అందించాలన్నారు. వైద్య శిబిరాలకు వచ్చే వారికి ఆరోగ్య అంశాలపై అవగాహన కలిగించేలా, ఆరోగ్యకర జీవన శైలిని తెలిపేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

జిల్లాలో 500 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

జిల్లాలో ఈనెల 30 నుంచి నవంబరు 9వ తేదీ వరకు 500 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహించనున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కరరావు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న 482 వెల్‌నెస్ సెంటర్ల పరిధిలో 482 శిబిరాలు, పట్టణ ప్రాంతాల్లోని 18 పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో 18 శిబిరాలు కలసి మొత్తం 500 శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ టెలికాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్, విజయనగరం మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, తదితరులు మాట్లాడుతూ ఏర్పాట్లపై వివరించారు.

టీడీపీ నిరసన దీక్షకు సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సంఘీభావం

విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురు వారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి జిల్లా సిపిఐ కార్యదర్శి ఒమ్మి రమణ వెళ్లి నిరాహార దీక్షలో కూర్చొని సంఘీభావం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు అక్రమ అరెస్టును ఖండిస్తూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ గజపతినగరం ఏరియా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు టిడిపి నాయకులు దత్తి రాజేరు మండల జనరల్ సెక్రెటరీ మిత్తి రెడ్డి ఈశ్వరరావు రామన్నపేట సర్పంచ్ అరుణ పాతబగ్గం మాజీ సర్పంచ్ లంక చిన్ననాయుడు లంక సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కరు మజ్జి కృష్ణ మాజీ ఏఎంసి డైరెక్టర్ కర్రి సత్యనారాయణ మాజీ వైస్ ప్రెసిడెంట్ పిన్నింటి లక్ష్మనాయుడు పార్టీ నాయకులు కర్రి ఆదినారాయణ మండల పైడ్రాజు మోహన్ గణేష్ గౌరి నాయుడు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం డాక్టర్ కే ఏ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో గల ఎన్టీఆర్ విగ్రహం ప్రక్కన చేపట్టిన నిరాహార దీక్షకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ గజపతినగరం ఏరియా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు వెళ్లి సంఘీభావం తెలిపారు అనంతరం ఈ దీక్షలో రమణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఈ నిరసన దీక్ష లో నియోజకవర్గంలోని చేనేత కార్మికులు పాల్గొని సంఘీభావం తెలిపారు మరియు పలువురు టిడిపి నాయకులు వేమలి చైతన్య బాబు బండారు బాలాజీ అట్టాడ లక్ష్మనాయుడు కొండపల్లి భాస్కర్ నాయుడు వి.వి ప్రదీప్ కుమార్ మిత్తిరెడ్డి వెంకటరమణ బొడ్డు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దారు నాయక్ పై అక్రమ కేసులు తగదు : దాసరి లక్ష్మి

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ మైదాన ప్రాంత అధ్యక్షులు దారు నాయక్ పై అక్రమ కేసులు బనాయించడం తగదని ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి ఖండించారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దారు నాయక్ ను విమర్శించే స్థాయి వైసీపీ గిరిజన నేతలకు లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు దాటుతున్నా అభివృద్ధి శూన్యమన్నారు. అక్రమంగా కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలన్నారు. ఆనాడు చంద్రబాబు ప్రభుత్వంలో కొత్తవలసలో గిరిజన యూనివర్సిటీ కి స్థల సేకరణ జరిపి శంకుస్థాపన చేసి ప్రహరీ గోడ కూడా నిర్మిస్తే దానిని జిల్లాలో వేరొక చోటికి మార్చడం మంచిది కాదన్నారు. దారు నాయక్ ను విమర్శించిన వైసీపీ నాయకులు భేషరతుగా క్షమాపనులు చెప్పాలని దాసరి లక్ష్మి డిమాండ్ చేసారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం నరవ బ్రాందీ షాప్ సమీపంలో జగ్గాపురం గ్రామానికి చెందిన మహేష్ భార్య పున్నపు రెడ్డి లక్ష్మి(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు గురువారం తెలిపారు. ఈమె విజయనగరం స్వీట్ బేకరీలో పనిచేస్తూ ప్రతిరోజు ఉదయం వెళ్లి సాయంత్రం తిరిగి వస్తూ ఉంటుంది. భర్త మహేష్ ఇంకా రాలేదని ఫోన్ చేయగా వస్తున్నానని లక్ష్మి సమాధానం చెప్పింది. ఎప్పటికీ రాకపోవడంతో వెతకగా లక్ష్మి తో పాటు వాహనం పడి ఉంది. భార్యాభర్తలకు పడడం లేదని భర్త ఏమైనా చేసి ఉంటాడేమోనని లక్ష్మి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వాతంత్రం సాధించడానికి ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్



విశాలాంధ్ర-నెల్లిమర్ల: దేశానికి స్వతంత్రం సాధించిడానికి అతి పిన్న వయసులోని ఉరికంబాన్ని ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. భగత్ సింగ్ 116 జయంతి సందర్భంగా నెల్లిమర్ల అమరవీరుల భవనంలో ఆయన చిత్రపటానికి గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ నెల్లిమర్ల నియోజకవర్గ కార్యదర్శి తాళాడ సన్నిబాబు, సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కాళ్ల అప్పసూరి మాట్లాడుతూ భగత్ సింగ్ దేశం కోసం తన ప్రాణాలను తృణంగా పెట్టారని చెప్పారు. భగత్ సింగ్ పోరాటాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-భోగాపురం : సవరవిల్లి వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. సవరవిల్లి గ్రామానికి చెందిన బండారు సూర్యారావు బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో తన టిఫిన్ కొట్టు నుండి జాతీయ రహదారి దాటుతూ తన ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టి తలకు బలమైన గాయం అవ్వడం వల్ల చనిపోయినట్లు ఎస్ ఐ కృష్ణమూర్తి తెలిపారు. సవరవిల్లిలో టిఫిన్ కొట్టు నడుపుతూ జీవనం సాగిస్తున్న ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదంలో చనిపోయిన సూర్యారావు భార్య బండారు సూరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ దీక్షలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలం మోద వలస గ్రామంలో మోదవలస, బంగార్రాజుపేట, కొండ్రాజుపేట గ్రామాల టీడీపీ నాయకుల ఆద్వర్యం లో చేపట్టిన బాబుకి తోడుగా మేము.. రిలే నిరాహర దీక్షలో నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, డెంకాడ మండలం మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షలు పల్లె భాస్కర్‌రావు విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ శివరామ విద్య సాగర్ నాయుడు మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి యాదవ సాధికార సమితి కన్వీనర్ కొర్నానా ఆదిబాబు డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు కొండరాజుపేట మాజీ సర్పంచ్ సరగడ లక్ష్మి మాజీ నీటి ఆనకట్ట ఛైర్మెన్ కలిదిండి రంగరాజు నెల్లిమర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షరాలు చిల్ల పద్మ విజయనగరం పార్లమెంటరీ నాగవంశపు కన్వీనర్ ముని పైడయ్య ఎర్నింటి రాము ఎర్నింటి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

యువతి మెడలో బంగారు గొలుసు తెంపేందుకు ప్రయత్నించిన దొంగ..

- యువతి ప్రతిఘటించి కేకలు వేయడంతో పరారు

ఆసుపత్రిలో చేర్చిన కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం జిల్లా శృంగవరపుకోటలోని చింతావీధిలో ఇంట్లోకి దొంగ ప్రవేశించి పట్టపగలే యువతి మెడలో గొలుసు తెంపుకుని పోయేందుకు ప్రయత్నించిన దారుణ ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలివి.. స్థానిక చింతావీధి వార్డ్ మెంబెర్ సరిపల్లి రామకృష్ణ ఇంట్లోకి ఎవరూలేని సమయంలో గురువారం ఉదయం 11గంటల సమయంలో ప్రవేశించిన దొంగ యువతి మెడలో బంగారు గొలుసు తెంపుకుని పోయేందుకు ప్రయత్నం చేసాడు. ఈ సమయంలో యువతి ప్రతిఘటిస్తూనే గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావటంతో దొంగ పరారయ్యాడు. కాగా యువతి మెడకు గాయం కావడంతో పాటు అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్.కోట ఎస్సై జె.తారకేశ్వరరావు, పోలీసులు ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఏపీ రాష్ట్ర మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం ఆసుపత్రికి చేరుకుని యువతికి ధైర్యం చెప్పారు. అనంతరం పోలీసులకు తక్షణమే ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. పట్టపగలు పట్టణంలో ఇలాంటి ఘటన జరగడం పట్ల ప్రజలు, మహిళలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

మచ్చలేని మా నాయకుడు చంద్రబాబు పై బురద జల్లుతున్నారు

ఒక్కరోజు దీక్షలో బేబీ నాయన



విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్ర బాబు నాయుడు అరెస్ట్‌కు సంబంధించి ఒక్కరోజు రిలే నిరాహారదీక్ష శిభిరం బాడంగి మెయిన్ రోడ్డు వద్ద నిర్వ హించారు. కార్యక్రమంలో టిడిపి ఉత్తరాంధ్ర ఇంచార్జి అర్ కే కే కే రంగారావు(బేబీ నాయన) ఈ దీక్ష లో పాల్గొన్నారు. మాజీ శాసన సభ్యులు టెంటు లక్ష్మున్నాయుడు వీరితో పాటు హాజరయ్యారు. బాడంగి మండలం టిడిపి ముఖ్య నాయకులు, పార్టీ సర్పంచ్ లు ఎంపిటిసి లు, కార్యకర్తలు ఈ నిరసన లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బేబీ నాయన మాట్లాడుతూ మా మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ చేసి జైల్లో ఉంచడం బాధాకరం అని , జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు తోనే ఇవన్నీ చేస్తున్నారు అని, టిడిపికి అధికారం వచ్చేదాకా పోరాడుతామని , అధికారం వచ్చిన తర్వాత ఇంతకు ఇంత మూల్యం చెల్లించుకోక వైసిపి పార్టీకి తప్పదని, జనసేన కమ్యునిస్ట్ పార్టీ లు చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలుపుతున్నాయని బేబీ నాయన అన్నారు. అనంతరం తెంటు లక్ష్మున్నాయుడు మాట్లాడుతూ మచ్చలేని మా నాయకుడు చంద్రబాబు నాయుడు మీద బురద చల్లుతున్నారు అని, కష్టాలను దాటుకుని మళ్ళీ టిడిపి పార్టీ అధికారం లోనికి వస్తుందని, అప్పుడు సిఎం జగన్మోహన్ రెడ్డి పరిస్థితి ఎలా ఉంటుందో చూస్తామని లక్ష్మునాయుడు అన్నారు. అలాగే కార్యక్రమంలో టిడిపి కార్యకర్త అర్ధగుండు గీసుకుని నిరసన తెలిపారు. వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: టిడిపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడి రిమాండ్ విధించడం పై అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరు కుంది. చంద్రబాబు నాయుడుని విడుదల చేసే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తక్షణమే చంద్రబాబు నాయుడు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో బొబ్బిలి మండలంలో గల చింతాడ, రాముడువలస, పక్కి గ్రామాల నుండి సుమారుగా 150 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలుకలసి దీక్షను చేపట్టారు. చింతాడ గ్రామం నుండి రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్రి.అప్పలనాయుడు గాకర్రి తవిటినాయుడు , రాముడువలస గ్రామం బూత్ ఇంచార్జ్ అంబటి.శ్రీనివాస్ గారు, నగుదాసరి.పకీరు గారు,పక్కి గ్రామం బూత్ ఇంచార్జ్ శంబంగి.దేగంనాయుడు ,రెడ్డి.బాబురావు ఈ దీక్షలో కూర్చుంటూ బాబు గారికి తోడుగా మేమున్నాం అనే కరపత్రాలను పంచుతూ,సంతకాల సేకరణ చేస్తూ దీక్ష కొనసాగించారు. ఈ దీక్షా కార్యక్రమంలో వీరందరికీ మద్దతుగా నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన తో పాటుగా తెలుగుదేశం పార్టీ బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

గరుగుబిల్లి ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గరుగుబిల్లి: గరుగుబిల్లి ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు బుధవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, సామాగ్రిని పరిశీలించారు. సిబ్బంది ముఖ ఆధారిత హాజరు తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఏర్పాట్లను ఆరా తీసారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించాలని, వృద్ధులను, దీర్ఘకాలిక రోగులను విధిగా పరీక్షలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఏ ఒక్కరిని వదిలిపెట్టినా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇంటి వద్ద ఏడు రకాల పరీక్షలు నిర్వహించి వారిలో గల అనారోగ్యాన్ని గుర్తించి వారికి ఓపి టికెట్ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల వివరాల సమాచారం అందించాలని ఆయన అన్నారు. వైద్య శిబిరాలను వచ్చే ప్రజలకు కేస్ షీట్లను ఫోల్డర్ లు, కవర్లలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు వైద్య సేవలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు. వైద్య శిబిరం వద్ద అవసరమగు మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రజలకు మంచి అవకాశమని, గ్రామాల్లోకి నిపుణులైన వైద్యులు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డిమందు తాగి వృద్ధురాలు అస్వస్థత



విశాలాంధ్ర-బెలగాం: గడ్డి మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్యా యత్నానికి పాల్పడి అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలం కొండవాడ గ్రామానికి చెందిన మండంగి బుచ్చమ్మ వ్యవసాయం చేసుకొంటూ వుంటాది. ముగ్గురు కుమారులు ఉన్నారు. తను చిన్న కొడుకు చక్రపాణి వద్ద ఉంటుంది. గత కొంతకాలంగా ఆరోగ్యం బాగులేదు. తన పని తాను చేసుకోలేక పోతుంది. దీనితో మనస్తాపం చెంది చనిపోవాలని బుధవారం సాయంత్రం ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. దీనితో ఆమెకు కడుపులో తిప్పడం, కళ్ళు తిరుగుతుండడంతో విషయాన్ని ప్రక్కింటి వాళ్లకు తెలుపగా వారు ఆమె కుమారుడుకి సమాచారం అందించారు. వెంటనే గుమ్మలక్ష్మీపురం పిహెచ్సీకి తీసుకొని రాగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలను ధ్వంసం చేసిన ఏనుగులు

భయాందోళనలో గ్రామస్తులు

విశాలాంధ్ర-కురుపాం: గత నాలుగు రోజులుగా జియ్యమ్మవలస మండలం రామినాయుడు వలస పరిసరాల్లో సంచరిస్తున్న ఏడు ఏనుగుల గుంపు సంచరిస్తూ హడలెత్తిస్తున్నాయి. బుధవారం రాత్రి సమయంలో సత్యకైలాస్ అనే ప్రైవేటు పాఠశాలను ధ్వంసం చేసాయి. పాఠశాల ఫర్నీచర్, కిటికీ లు, సరస్వతీ దేవి విగ్రహాన్ని ధ్వంసం చేసాయి. ఏనుగుల గుంపు సృష్టిసుతన్న బీభత్సానికి కన్నపు దొర వలస, రామినాయుడు వలస, పెద్దవలస, పెదమేరంగి గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవిస్తున్నారు. రాత్రి పూట బయటకు వెళ్లి రావాలంటే వణుకుతున్నారు. ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయోనని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

నేడు సాధారణ సమావేశం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈ నెల 29వ తేది శుక్రవారం పార్వతీపురం పురపాలక సంఘం కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ వారి సాధారణ సమావేశం చైర్ పర్సన్ బోను.గౌరీశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశానికి శాసన సభ్యులు అలజంగి.జోగారావు హాజరవుతారు కావున పాలకవర్గ సభ్యులు,కార్యాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

చంద్రబాబు విడుదల కోరుతూ వీరేష్ దేవ్ సైకిల్ యాత్ర...



విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టి జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు నుంచి విముక్తి కలిగి రాజమండ్రి జైలు నుంచి విడుదలకావాలని కోరుతూ టీడీపీ యువనాయకులు వైరిచర్ల. వీరేష్ చంద్రదేవ్ కురుపాం పార్టీ కార్యాలయం నుంచి తోటపల్లి వరకు గురువారం ఉదయం సైకిల్ యాత్ర జనసేన నాయకులు తో కలిసి చేపట్టారు. తోటపల్లి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాధారమైన ఆరోపణలు తో కేసులు పెట్టి ప్రజలు నుంచి చంద్రబాబు అభిమానం విడదీయలేరని అన్నారు. ఈకార్యక్రమంలో నేరేడు బిల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

దుమ్మా కొట్టిన ఇరువర్గాల నాయకులు

తెలుగు దేశం పార్టి లో ఉన్న వర్గ విభేదాలు మరోసారి బహిర్గతం అయ్యాయి. సైకిల్‌యాత్ర కు సంబంధించి ముందుగా ఇన్చార్జి తోయక జగధీశ్వరి, శత్రుచర్ల విజయరామరాజు, దత్తి లక్ష్మణరావు వర్గాల కు తెలియ జేసి విజయవంతం చేయాలని వీరేష్ చంద్రదేవ్ కోరినప్పటికీ ఇరువర్గాలు నాయకులు, కార్యకర్తలు దుమ్మా కొట్టారు. దీంతో మిగిలిన కార్యకర్తలు, జనసేన తోనే కార్యక్రమం పూర్తి చేశారు. వారు బయలుదేరి న కొద్ది సమయానికి మండల కన్వీనర్ కెవికొండయ్య మరికొందరు రోజువారీ నిరసన చేపట్టారు. ఈ తీరుపై అత్యదిక శాతం పార్టీ అభిమానులు దుమ్మెత్తి పోస్తున్నారు.

ప్రతీ లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు

గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండల శంబర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గిరిజన శాఖమంత్రి పీడిక రాజన్నదొర పాల్గొ న్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200వ రోజు కావడం తో గ్రామంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. అలాగే గడపగడపకు వెళ్లి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అవినీతిరహిత పరిపాలన జగన్మోహన్ రెడ్డి గారు అందిస్తున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలని ముఖ్య ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గడపగడపకు వైద్య సిబ్బందిని పంపించి వివిధ రకముల వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఎంపిపి మర్రి పారమ్మ వైసీపీ మండల అధ్యక్షులు శ్రీ మావుడి రంగునాయుడు, గౌరవ జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసునాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ సూర్యనారాయణ మక్కువ తాసిల్దార్ సూర్యనారాయణ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కన్వీనర్లు గృహ సారథులు వైఎస్ఆర్ కార్యకర్తలు ఈ గడప గడప కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీసీ శ్రేణుల జలదీక్ష

ముఖ్య అతిథులుగా గుమ్మిడి సంధ్యారాణి, ఆర్పీ భంజ్‌దేవ్

విశాలాంధ్ర-సాలూరు రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా సాలూరు మండలం శివరాంపురం గ్రామం లో వేగావతి నది వద్ద తెదేపా శ్రేణులు జలదీక్ష చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ ఇంఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్.పి. భంజ్‌దేవ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు ను స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో ఇరికించారన్నారు. చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేయించి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితం లో మచ్చలేని నాయకుడిగా రాష్ట్రాభివృద్ధికి పాటుపడిన చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారన్నారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికలలో సైకో ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరుతున్నామన్నారు. రాష్ట్రం లో అరాచక పాలనకు స్వస్తి చెప్పాలంటే రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ తెదేపా అధ్యక్షుడు నిమ్మాది. తిరుపతి రావు, సీనియర్ నాయకులు కరిబుగత భాస్కరరావు, ఆముజూరి.శ్రీనివాసరావు, మత్స.శ్యాం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలకొండలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర,పార్వతీపురం : మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంను శుక్రవారం పాలకొండలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. ప్రజలు తమ అర్జీలను సమర్పించ వచ్చని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం అక్టోబరు 4వ తేదీన జియ్యమ్మవలస, 6న వీరఘట్టం, 11న కురుపాం, 13న సీతంపేట, 18న సాలూరు, 20న పాచిపెంట, 25న భామిని, 27న గుమ్మలక్ష్మిపురం మండలాల్లో జరుగుతుందని ఆయన చెప్పారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-సీతంపేట: మండలం, ఉప్పరజమ్మి లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తీరుపై ప్రజలలో చైతన్య పరిచేందుకు టిడిపి నాయకురాలు పడాల భూదేవి అవగాహన సమావేశం నిర్వహించారు. కరపత్రాలు అందజేస్తూ అందులో ఉన్న సారాంశం చదివి వినిపించారు. అనంతరం మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ ల పై ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపు నిచ్చారు. బాబుతో నే నేను సైతం అంటూ నినాదాలు చేశారు టిడిపి పాలనలో అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే మళ్ళీ టిడిపి అధికారంలోకి రావాలన్నారు. అందుకు చంద్రబాబు నాయుడు కు అండగా ఉంటూ యువనేత నారా లోకేష్ బాబు,భువనేశ్వరి,బ్రహ్మిణి ల సూచనల మేరకు మన మంతా పార్టీ కోసం పనిచేయాలని కోరారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు దిశానిర్దేశం పార్టీ కి ఎంతో అవసరమని అన్నారు. సీనియర్ నాయకులు మాజీ ఎంపీపి సవర కుంపి, మాజీ సర్పంచ్ సవర సూర్యారావు,ఉప సర్పంచ్ కుండంగి రసూల్, బిడ్డిక శ్రీను,కుండంగి నాగేశ్వరరావు,ఆరిక బాలకృష్ణ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గణనాధుల ఊరేగింపు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో గణేష్ పూజులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి గ్రామం లో పోటా పోటీగా గణేష్ విగ్రహాలు పెట్టి తప్పిడగుల్లు, కోలాటాలు, బిందుల డాన్సులు, ఇలాంటి సంబరాలతో గణేష్ విగ్రహాలను ఊరేగిస్తున్నారు. అందులో భాగంగా పెరుమాలి నగరాల యువజన సంఘం తరుపున యువత గణేష్ విగ్రహాలకు డబ్బులతో కిరీటాలు, పూలమాలలు వేసి అలంకరించారు. భక్తి శ్రద్ధలతో గురువారం పెరుమాలి గ్రామ నగరాల వీధి లో కోలాటాల మధ్య గణేష్ ను నిమజ్జనం చేశారు.ఆ వీధి లో లడ్డు పాట 12,100 రూపాయిలకు భక్తులు వేలం పాట పాడి దక్కించుకున్నారు.

1632 అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-చీపురుపల్లి : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రెండు ఆర్డర్స్ ప్రకారంగా గురువారం చీపురుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల 25 కేసుల్లో గల 1632 మద్యం బాటిళ్లను అసిస్టెంట్ ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, మధ్యవర్తులు సమక్షంలో చీపురుపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో పారబోయడం జరిగిందని ఎస్సై సన్యాసి నాయుడు తెలిపారు.

గెడ్డ ఆక్రమణపై ఫిర్యాదు

విశాలాంధ్ర-భోగాపురం: నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు పట్టించుకోకపోవడం వలన ప్రభుత్వ స్థలాలు, నీటి గెడ్డలు ఆక్రమణకు గురౌతూనేఉన్నాయి. ఒక్కరితో ప్రారంభమైన ఈ ఆక్రమణలను ఉదా సీనంగా వదిలేయడం వల్ల వారిని చూసి మరికొందరు ఆక్రమించుకోవడం వల్ల ప్రభుత్వ స్థలాలు, నీటి వాగులు అదృశ్యమౌతున్నాయి. భోగాపురం ఎస్.సి బి.సి కాలనీకి అనుకోని ఉన్న గెడ్డలో అక్రమ శాశ్వత నిర్మాణం చేపడుతున్నట్టు తహసీల్దార్ కు ఫిర్యాదు అందింది. వర్షాకాలంలో ఈ గెడ్డ ద్వారా పై నుంచి దిగువకు నీరు ప్రవహిస్తూ ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉండేదని, కానీ ఈ మధ్య గెడ్డను అనుకొని కాలనీ పైపు కొంత మంది గెడ్డను అనుకోని ఇష్టానుసారం ఆక్రమించుకొని శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని, శాశ్వత నిర్మాణాలు పూర్తీ అయితే క్రిందకు నీరు వెళ్లే సౌలభ్యం లేక ఇబ్బందులు పడతామని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంకు తెల్పిన వెంటనే రెవెన్యూ సిబ్బంది వచ్చి ఆక్రమణదారులను హెచ్చరించిన వారు నిర్మాణాలను ఆపకుండా కొనసాగిస్తున్నారని, అందుకే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశామని ఫిర్యాదు దారుడు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : యస్.కోట మండలం, కొట్టాం గ్రామంలో స్వర్గీయ బొడబళ్ల పెద్ద నాయుడుబాబు జ్ఞాపకార్థం కుమారుడు వెంకట రావు దంపతులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన తండ్రి జ్ఞాపకార్థం ఇటువంటి సేవాకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లు నారాయణమూర్తి, అప్పలసత్యం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

విశాలాంధ్ర -కురుపాం: గుమ్మలక్ష్మీ పురం మండలం తాడికొండ గ్రామ పంచాయతీలో కప్పకల్లు లో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కి చేరారు. కురుపాం నియోజకవర్గం ఇన్చార్జి తోయక జగదీశ్వరి వారికి కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి గురువారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుమ్మలక్ష్మీపురం మండల అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కృష్ణ బాబు , కురుపాం నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, గుమ్మలక్ష్మీపురం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కామేష్ జయంతు జమ్మయ్య, జానకి, ఆరుద్రమ్మ, రామారావు , నాగేశ్వరరావు, త్రినాథ్ దొర, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీజెపి బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం: నియోజకవర్గంలోని ప్రభాస్ యోజన నాలుగు మండలాల మండల అధ్యక్షులతో సమావేశం గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమం గజపతి నగరం నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది ఈ ప్రభాస్ యోజన కార్యక్రమానికి దత్తి రాజేరు మండలానికి బండి సత్యనారాయణ గజపతి నగరం మండలానికి ప్రభాస్ ఆది లో బోండ పల్లి మండలానికి మజ్జి రాము నాయుడు ఈ ప్రభాస్ యోజన కార్యక్రమానికి ఇన్చార్జిగా అల్లూరు రామకృష్ణ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలకు కమిటీలు తయారుచేసి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రతి కార్యకర్త ఈ విషయంలో దృష్టి పెట్టాలని మండల అధ్యక్షులకు కార్యకర్తలకు సూచనలు చేశారు సరిది దుర్గాప్రసాద్ మండపాక భారతి ఎస్సీ మోర్చా గౌరీ నాలుగు మండలాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

గోనె సంచులు నిల్వకు స్థలం గుర్తించాలి : జేసీ

విశాలాంధ్ర-పార్వతీపురం : గోనె సంచులు నిల్వకు స్థలం గుర్తించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు. ధాన్యం సేకరణపై మిల్లర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు దగ్గరగా గోనె సంచులు నిల్వకు స్థలం గుర్తించాలన్నారు. అవసరమైన గోనె సంచులు త్వరగా సేకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో చెత్తవేయరాదు

కమిషనర్ బాలాజీ ప్రసాద్ పిలుపు

విశాలాంధ్ర -నెల్లిమర్ల: బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ పిలుపు నిచ్చారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి రామతీర్థం జంక్షన్, మొయిద జంక్షన్ లో గురువారం స్వచ్చత హైసేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడిపొడి చెత్తలను వేరుచేసి ఉంచాలని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా చీపురు చేతబట్టి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. స్వయంగా చెత్త ఎత్తారు. గడ్డపారతో మురుగునీటి కాలువలో పూడిక తొలగించారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు స్థానికులు సహకరించాలని కమిషనర్ కోరారు.

చంద్రబాబుకు మద్దతుగా ఉవ్వెత్తున నిరసన సెగలు

టీడీపీ యువనేత గొంప శిబిరంలో 16వ రోజు రిలే నిరాహారదీక్ష

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులు, అక్రమ అరెస్టులకు నిరసనగా శృంగవరపుకోటలోని ఆకుల డిపో వద్ద శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆదేశాలు మేరకు లక్కవరపుకోట మండలం టీడీపీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో రిలే నిరాహారదీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ రిలే నిరాహారదీక్షలో రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, మాదిబోయిన మంగరాజు, గుమ్మడి భారతి, పెదిరెడ్ల శంకరరావు, దుడ్డి అప్పల నాయుడు, సిరికి రమణ, సేనాపతి గణేష్, చందులూరు గ్రామ యువత గనివాడ సతీష్, గనివాడ రాజు, గనివాడ దేముళ్ళు, చలమూరి పృథ్వి, నాగిరెడ్డి గౌరినాయుడు, రొంగలి నవీన, ఆస్కావల్లి లీలాకృష్ణ, నాగిరెడ్డి శేఖర్, గేదెల మోహన్, నాగిరెడ్డి లక్ష్మణ్ రావు, దాసరి దేముడమ్మ, రావడ త్రిమూర్తులు, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ హోదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో మహిళలు, నాయకులతో నిరసన ర్యాలీ

శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులు, అక్రమ అరెస్టులకు నిరసనగా శృంగవరపుకోటలోని శ్రీ దారగంగమ్మ ఫంక్షన్ హాల్ ఆవరణలో నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో బాబుతో నేను 16వ రోజు గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 300 మంది మహిళలు, నాయకులు కూర్చున్నారు. మండలంలోని సంతగైరమ్మపేట, వినాయకపల్లి గ్రామ టీడీపీ మహిళలు, నాయకులు, కార్యకర్తలు ఎస్.కోట శివారు నుండి దీక్ష శిబిరం వద్దకు ర్యాలీగా వచ్చి చంద్రబాబు నాయుడుకి మద్దతుగా సంతకాలు చేసి, బాబుతో నేను సైతం అంటూ నల్ల బెలూన్లు, ప్లకార్డులు చేతపట్టుకొని, నల్ల బ్యాడ్జీలు ధరించి, వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీక్షలో కోళ్ల లలిత కుమారితో పాటుగా సంత గౌరమ్మపేట గ్రామ మాజీ సర్పంచ్ గోగాడ సత్యవతి, వైస్ ప్రెసిడెంట్ గోగాడ లక్ష్మీ, ఎస్.జీ.పేట గ్రామ పాలసొసైటీ కార్యదర్శి సూరెడ్డి శాంత, వార్డు మెంబర్ రొంగలి మంగ, మాజీ వార్డు మెంబర్ చిన్నిపల్లి కాంతమ్మ, టీడీపీ తెలుగు మహిళలు గోగాడ వెంకటలక్ష్మి, గోగాడ అన్నపూర్ణ, గోగాడ లక్ష్మీ, గోగాడ అరుణ కూర్చున్నారు. ఈ సామూహిక రిలే నిరాహారదీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్.జీ.పేట, వినాయకపల్లి టీడీపీ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ, వార్డు స్థాయి వరకూ గల వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

అవినీతి అనకొండ జగన్మోహన్ రెడ్డి...

చీపురుపల్లి : చంద్రన్న ను అన్యాయంగా అరెస్టు చేశారుని టిడిపి నాయ కులు రౌతు కాము నాయుడు, దన్నాన రామ చంద్రుడు, వెన్నె సన్యాసి నాయుడు అన్నారు. చీపురుపల్లిలో గురువారం రిలే నిరాహార దీక్షలో అలజంగి పంచాయతీ ఎంపీటీసీ శనపతి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టిడిపి మహిళలు పెద్దఎత్తున దీక్షలు చేశారు. ఈ సందర్భం గా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు చంద్రన్నకు మద్దతు తెలుపుతున్నారన్నారు. దీక్షలో దన్నాన స్వామి నాయుడు,గొర్లె పాపారావు,రేవల్ల మల్లేశ్వర రావు, పతివాడ లక్ష్మి, ఏనేతల కృష్ణ వేణి, చందక రమణమ్మ, పొదిలాపు జయ, రేవల్ల సూరమ్మ,పతివాడ మాదవి, శనపతి శ్రీదేవి,గొర్లె లలిత, గడే సత్యవతి, కడగల సత్యవతి, కాకి నారాయణమ్మ, జోగ అప్పమ్మ, గలవిల్లి జయమ్మ,మీసాల సుబ్బలక్ష్మి, బూటు సత్యవతి, డొక్కర పైడమ్మ, మీసాల భారతి, పతివాడ ఆరుద్ర, శనపతి పైడితల్లి, సిరిపరపు సుశీల, శనపతి వరలక్ష్మి, వెంపడాపు లక్ష్మి,శనపతి గౌరి,సిరిపరపు రామలక్ష్మి తదితరులున్నారు. కార్యక్రమంలో చనమల మహేశ్వర రావు,మహంతి అప్పలనాయుడు, రౌతు నారాయణరావు, గవిడి నాగరాజు, బాణాన రామకృష్ణ నాయుడు, కెల్ల రామారావు, దన్నాన సూరప నాయుడు, గంట్యాడ సత్యనారాయణ, ఎత్తుల సాంబమూర్తి, బవిరి గొల్లబాబు, చందక అప్పలనాయుడు, మీసాల సూరప్పడు, సిరిపరపు శ్రీరామ్, దన్నాన తవుడు, ఆకుల శ్రీను, నాగరాజు, సురేష్, సిరిపరపు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో చంద్రబాబు కు మంచి జరగాలని కోరుకుంటూ తోటపల్లి దేవస్థానంలో వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

చిన్న వయసులోనే స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన యోధుడు భగత్‌సింగ్

నివాళులు అర్పించిన.ఆశయ సంస్థ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రామాజంనేయా కాలాన్ని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో విప్లవ విరుడు స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 117 జయంతి.వేడుకలు జరిగింది. కార్యక్రమంలో కె.గోపి. ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ భగత్‌సింగ్ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.గోపి మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ ప్రావిన్స్ లో జన్మించాడు. భగత్ సింగ్ కుటుంబం స్వాతంత్ర్యపోరాటంలో చాలా చురుకుగా పాల్గొనే వారు భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ నేటి యువత.విద్యార్థులు భగత్ సింగ్ గురించి తెలుసుకోవాలని వారు దేశం కోసం ప్రాణత్యాగం చేసారని అన్నారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీపురుపల్లి : విప్లవ వీరుడు నేటి యువతకి ఆదర్శవంతుడు, దేశం కోసం తన ప్రాణాలను 23 సంత్సరాలు కే తృణప్రాయంగా విడిచి పెట్టిన భగత్ సింగ్ గారి జయంతి సందర్భంగా రామలింగాపురం లో నివాళ్లు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ ప్రవాస్ ఇంచార్జీ సంబర లక్ష్మి నరసింహ చీపురుపల్లి మండలం అధ్యక్షులు ఇప్పిలి నీలకంఠం చీపురుపల్లి మండలం ఉపాధ్యక్షులు పొదిలాపు వెంకట్రావు ' చీపురుపల్లి మండలం ప్రధాన కార్యదర్శి హిమంది వెంకట్రావు విజయనగరం యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెపూరి శ్రీనివాసరావు సీనియర్ నాయుకులు గోపాల రెడ్డి ఇతర నాయుకులు కార్యకర్తలు పాలుగొనడం జరిగింది.

కృష్ణమూర్తి కి భగత్ సింగ్ యువసేన సన్మానం

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: దేశ నాయకుడు శ్రీ భగత్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా భగత్ సింగ్ యువజన సేవ సంఘం అధ్యక్షులు చిట్లు గణేశ్వర రావు ఆధ్వర్యంలో పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి తన చేసిన సేవలను గుర్తించి పెద్దలు జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు. టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి కృష్ణమోహన్ పార్వతీపురం మండల అధ్యక్షులు ఆగురు మణి నియోజకవర్గం నాయకులు అక్కివరపు మోహన్ రావు ,రాష్ట్ర ఐటీ వింగ్ కో ఆర్డినేటర్ గేదెల సతీష్ జనసేన నాయకులు, కార్యకర్తలు వీరమహిళలు సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు.

వారి స్వార్ధ రాజకీయం ... వీరికి శాపమా?

గృహ నిర్మాణాలు ఆపేసిన రెవిన్యూ సిబ్బంది

ఇళ్లలబ్ధిదారులదే నేరమా?

ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర-వేపాడ: భక్తులకు భగవంతుడు దయతో కరుణించి ఆలయ పూజారిచే ప్రసాదం పంచమంటే పూజారి స్వార్ధంతో భక్తులకు చెందకుండా ప్రసాదాన్ని బుగ్గిపాలు చేసినట్లుగా ఉందన్న నాటి సామెతకు ఏమాత్రం తీసిపోని విధంగా మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన వైయస్సార్ జగనన్న లేఅవుట్ గృహ నిర్మాణాల పరిస్థితి దాపురించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల గృహ నిర్మాణాలకోసం ఇళ్ళ నిర్మాణాలు చేపడితే కొన్ని గ్రామాల్లో సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరకుండా నిజమైన లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి స్వార్ధపరులకు చెక్‌పెట్టే విధంగా జిల్లా, నియోజకవర్గ, మండల పార్టీ నాయకులు దృష్టి సారించి అర్హులైన గృహ నిర్మాణాల లబ్ధిదారులకు గృహాల నిర్మించుకునే విధంగా కృషి చేయాల్సి ఉంది. మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో అర్హులైన ఐదుగురు లబ్ధిదారులకు వైయస్సార్ జగనన్న లేఅవుట్ పేరుతో నాటి తహశీల్దార్ ఎస్. కృష్ణంరాజు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేశారు. దీంతో ఇళ్ల లబ్ధిదారులు అదే, కాలంలో అప్పగించిన స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ముగ్గురు పునాదులు వేసుకోగా , ఇద్దరు స్లాబ్ లెవెల్ వరకు గృహాలు నిర్మించుకున్నారు. అంతవరకు బాగానే ఉన్నా గ్రామంలో అధికార పార్టీకి చెందిన వారే వారి స్వార్ధ రాజకీయాలకు లబ్దిదారులపై ఉన్న అక్కసుతోనో లేదా, వారికి సహకరిస్తున్న వ్యక్తులపై ద్వేషంతోనో గృహ నిర్మాణాలు చెరువు గర్భంలో నిర్మిస్తున్నారని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో గృహ నిర్మాణాలు నిలిపివేయాలని కోర్టు ఆదేశించిందని మండల రెవెన్యూ అధికారులు గృహనిర్మాణాలు చేపట్టకుండా లబ్ధిదారులపై జగనన్న లే అవుట్ పై గుడివాడ గ్రామానికి చెందిన వీఆర్ఏలను కాపలాగా పెట్టి నిఘా ఉంచారు. దీంతో లబ్ధిదారులు ఆందోళనకు గురై ప్రభుత్వం అందించిన బిల్లు రూ.70వేలతో పాటు వారు కాయకష్టంతో తాము దాచుకున్న డబ్బు కూడా ఇల్లు నిర్మాణ సమయంలో పెట్టామని, అంతేకాక తాము చేమటోడ్చిన శ్రమ కష్టం కూడా అంతా వృధా అయిపోతాయా అని లబోదిబోమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులచే గృహలకు అధికారులచే ఏరి కోరి దరఖాస్తులు తీసుకొని అర్హులను గుర్తించి పట్టాల ఇచ్చిన అధికారులకు నాడు తెలియదా ఇది చెరువు గర్భమని, తెలిసే పట్టాలు మంజూరు చేసిన అధికారులు లేఅవుట్ వేసి స్థలాలు ఎలా అప్పగించారు. అప్పగించిన తరువాత ప్రభుత్వ సొమ్ముతో అదే లే అవుట్ లో విద్యుత్ లైన్ తో పాటు బోరు బావి ఎలా తవ్వించారు. గ్రామంలో అధికార పార్టీ సిద్ధాంతాలతో నడుచు కుంటున్నామని చెప్పుకు తిరిగే స్వార్ధ రాజకీయ నాయకులకు నాడు కనబడలేదా లేకుంటే అధికారులు గ్రామ నాయకులు కుమ్మక్కై నిరు పేదలైన మమ్మల్ని నట్టేట ముంచాలని దురుద్దేశంతో నిరుపేదలమైన మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం తగునా అంటూ లబ్దిదారులు గుదే కన్నతల్లి, లగుడు రామసత్యం నిరుజోగి సాయి, నిరుజోగి వరలక్ష్మి, పొందూరు సత్యవతి,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చేర వేస్తామని, అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయం తెలిసిన పలువురు జగ్గయ్యపేట గ్రామంలో గృహ నిర్మాణ లబ్ధిదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు చూసి వారి స్వార్ధ రాజకీయం వీరికి శాపమా అని దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీకి చెందిన జిల్లా, నియోజకవర్గ, మండల పార్టీ పెద్దలు దృష్టి సారించి జగ్గయ్యపేట గ్రామంలో స్వార్ధ రాజకీయాలకు స్వస్తిపలికి గృహనిర్మాణ లబ్ధిదారులకు న్యాయం చేకూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా పార్టీ పెద్దలకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని గృహ నిర్మాణ లబ్ధిదారులతో పాటు పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సామాజిక న్యాయంకై శుక్రవారం విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని మండలంలోని శివరామరాజుపేట గ్రామంలో కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో గోడ పత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు మద్దిల రమణ, చెలికాని ముత్యాలు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు కావస్తున్న నేటికీ దళితులకు, గిరిజనులకు స్వతంత్రం రాలేదనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని, ఎస్సీ ఎస్టీ కులాలకు రక్షణగా ఉన్న ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చే 41 సిఆర్పిసీని రద్దు చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దళిత, గిరిజనులకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ ను 300 యూనిట్లకు పెంచాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులో అమలు చేయాలని కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించాలని, మిగులు భూములు ప్రజలకు పంచాలని, చర్మకారులకు, డప్పు కళాకారులకు పెన్షన్ 5000ల కు పెంచాలని, స్మశాన వాటికలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారాం కోసం నేడు విజయవాడ ధర్నా చౌక్ కి కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ ప్రజానీకం విజయవాడ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.సంతోష్, ఎం.దేవా, ఎం.సురేష్, కే ముత్యాలు, కె ప్రతాప్, కె దొరబాబు, కె భాను ప్రసాద్, కె చండమ్మ, ఎం వి రమణ, ఎం కృష్ణ,కే అప్పారావు, కే అబద్ధం, కె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో దూసుకుపోతున్న గురుకుల బాలికలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటిల్లో చూపిన ప్రతిభ

అండర్ 14,17 క్రీడల్లో రాణించిన విద్యార్థినులు



విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ శివారు బక్కునా యుదుపేటలో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన బాలికలు క్రీడల్లో దూసుకుపోతున్నారు. నియోజకవర్గ స్థాయిలో కొత్తవలసలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటిల్లో ఈ పాఠశాలకు చెందిన బాలికలు అద్భుతమైన ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. అండర్ -14 విభాగంలో రేష్మ అనే విద్యార్థిని 100మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలవగా సుజాత 200,400 మీటర్లలో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే %జం% కృష్ణవేణి డిస్కస్ త్రోలో మొదటి స్థానంలోను. షార్ట్ పుట్ లో జి గౌరీ మూడవ స్థానంలో నిలిచారు. అదేవిధంగా ఖోఖోలో బి రాధిక, సుజాత లు,అడల్స్ లో తనుశ్రీ ప్రథమస్థానంలో నిలిచారు. అలాగే అండర్ -17విభాగంలో వై జానకి డిస్కస్ త్రోలో ప్రథమ స్థానంలోను, షార్ట్ పుట్ లో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. డి శిరీష డిస్కస్ త్రోలోనూ, అడుల్స్ లోను ద్వితీయ, ప్రథమ స్థానంలో నిలవగా ఆర్ నీహారిక జావెలెన్ త్రోలోనూ, అడుల్స్ లోను ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా రూపప్రణిత జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. జె హర్షిత జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కాగా, ఎస్ కీర్తి 3కిలోమీటర్ల రేస్ వాక్ లో మొదటి స్థానంలో నిలవగా బి సాత్విక 400మీటర్ల రన్నింగులో మూడవ స్థానంలో నిలవగా 100మీటర్ల రన్నింగ్ లో మూడవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి ఎం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో చూపిన ప్రతిభకు ముగ్ధులవుతూ ప్రత్యేక తర్ఫీదునిచ్చిన వ్యాయామ టీచర్లు అరుణ, ఆదిలక్ష్మి లను అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో బాగా రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వరిస్తాయన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉషారాణి, ఎస్ లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



సెంచూరియన్ లో పరిశోధన పత్రం విడుదల

మెకానికల్ విభాగాధిపతి ఎస్విఎస్కె దీపక్ కుమార్



విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో పరిశోధనా పత్రం తయారీ, ప్రచురణల గురించి మెకానికల్ విభాగాధిపతి ఎస్విఎస్కె దీపక్ కుమార్ వివరించారు. గురువారం సిసిసిడీసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి ప్రారంభించారు. అనంతరం దీపక్ కుమార్ మాట్లాడుతూ యుజిసి, ఎఐసిటిఇ వంటి జాతీయ సంస్థలు కేవలం స్కోపస్, యుజిసి కేర్, డబ్ల్యుఓఎస్ లో ప్రచురితమైన పత్రాలను మాత్రమే గుర్తిస్తాయన్నారు. పరిశోధనలలో వచ్చిన ఫలితాలను చక్కటి గ్రాఫ్ ల ద్వారా, బొమ్మల ద్వారా వివరించాలన్నారు. తొలి పీఠికలోనే మొత్తం పరిశోధన పత్రం యొక్క సూక్ష్మ వివరణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీడయోల్, బెనర్జీ, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతంపేట టీటీడీ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర -సీతంపేట: మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నేడు అనగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడునని టెంపుల్ ఇన్స్పెక్టర్ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి కలవారు దేవాలయం వారి సూచనలు మేరకు దుస్తులను ధరించుకొని చేతులకు, మెడలో ఎటువంటి బంగారు, వెండి ఆభరణాలు ధరించుకొని దేవాలయం కు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనవద్దని తెలిపారు ఈ లెక్కింపు కార్యక్రమం దేవాలయం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని తెలిపారు.

నేడు బొద్దాంలో గడప గడపకు...

మండల పార్టీ అధ్యక్షులు ఎం. జగ్గుబాబు



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బొద్దాం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ఎం. జగ్గుబాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ, వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని ఆయన కోరారు.

సీఎంఏ ఇంటర్ ఫలితాలలో

ఆర్ఎస్‌సిఏ అకాడమీ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల ప్రకటించిన (కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంట్స్) సీఎంఏ ఇంటర్ ఫలితాలలో పట్టణంలో ఉన్న ఆర్ఎస్ సి ఏ అకాడమీ విద్యార్థిని పాకలపాటి సాహితీ వర్మ ఆల్ ఇండియా స్థాయిలో 47 వ ర్యాంకు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ అట్టాంకుల రమేష్ తెలిపారు. అదేవిధంగా కళాశాల తరపున 67% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇటువంటి మంచి విజయాన్ని అందించిన విద్యార్థులకు అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

జగనన్న ఇళ్ల కాలనీపై విజిలెన్స్ దర్యాప్తు జరగాలి

వైసిపి సచివాలయాల కన్వీనర్ మజ్జి వెంకట్రావు డిమాండ్

పార్టీ పెద్దలు జోక్యం చేసుకోపోతే తీవ్ర నష్టం

విశాలాంధ్ర-పాచిపెంట: యాదింటి వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు మంజూరు చేసే జగనన్న ఇళ్లలో అక్రమాలు చోటుచేసు కున్నాయని వీటిపై వెంటనే విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించాలని వైసిపి మండల సచివాలయాల కన్వీనర్ మజ్జి వెంకట్రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన పాచిపెంటలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదలకు జగనన్న లేఅవుట్ల ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి కృషితో ఒక్క పాచిపెంట గ్రామలో జగనన్న కాలనీ లేఅవుట్ కు సంబంధించి సుమారు 250 ఇళ్లు మంజూరు చేశారన్నారు అయితే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదని నిర్మిస్తున్న ఇల్లు కూడా ఇస్తాను రాజ్యంగా చేపడుతున్నారని ఆరోపించారు మాజీ వైస్ ఎంపీపీ టి గౌరీశ్వరరావు అనుచరలకి, కుటుంబ సభ్యులకి ఎక్కువ ఇల్లు కేటాయించుకోవడమే కాకుండా ఇతర లబ్ధిదారులకు కేటాయించిన స్థలం సెంటు భూమి అయితే వారి కుటుంబ సభ్యులకు కేటాయించిన స్థలం సెంటున్నర వరకు ఇష్టాను రాజ్యముగా అక్కడక్కడ కొంత స్థలాలను ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటున్నారన్నారని ఆరోపించారు ఇది ఇలా ఉండగా,ఇళ్ల స్థలాల క్రయ విక్రయాలకు మాజీ వైస్ ఎంపీపీ కొంతమంది దళారీలు ప్రేమేయంతో చేపడుతున్నారన్నారు ఇక్కడ ఇల్లు నిర్మించిన వాటికి ఇల్లు బిల్లు చెల్లించాలన్న స్థలాలు విక్రయాలు జరగాలన్న మాజీ వైస్ ఎంపీపీ కనుసన్నలలో జరగాల్సిందేనని ప్రతీ స్థల విక్రయానికి ఒక రేటు బిల్లులు చేసి పెట్టేందుకు గాను మరో రేటు పెట్టారని గుర్తు చేశారు ఇటువంటి పనులకు పూనుకున్న వ్యక్తులు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు .ఇటువంటి తప్పుడు పనులు చేస్తున్న ఆ వ్యక్తి వలన పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు 2021 వ సంవత్సరలో జరిగిన స్థానిక ఎన్నికల్లో కూడా పాచిపెంటలో ఈ వ్యక్తి కారణంగానే వైకాపాకు గట్టి దెబ్బ తగిలిందని గుర్తు చేశారు. ఆ వ్యక్తి చేస్తున్న అక్రమాలపై వైకాపాజిల్లా నాయకులు ఉప ముఖ్యమంత్రి దృష్టి పెట్టకపోతే పార్టీకి తీవ్ర నష్టం కలగక తప్పదని హితవు పలికారు ఈ జగనన్న కాలనీలో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తే అసలు నిరుపేద లబ్ధిదారులు ఎవరో,కాలనీలో ఎంత మేరకు అవినీతికి పాల్పడుతున్నారో బయటపడుతుందని తెలిపారు జగనన్న కాలనీలో అవినీతి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భవ్యశ్రీ కుటుంభానికి న్యాయం జరగాలి

జనసేన కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-పాచిపెంట: చిత్తూరు జిల్లా చెందిన భవ్యశ్రీ(16) ని నాలుగు రోజులుగా నలుగురు రేప్ చేసి చంపినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని జనసేన కార్యకర్తలు గురువారం సాయంత్రం కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల కన్వీనర్ గొర్ల జగదీశ్వరరావు మాట్లాడుతూ నాలుగు రోజులు పాటు చిత్రహింసలు పెట్టి పదహారేళ్ల అమ్మాయిని ఘోరాతి ఘోరంగా మానభంగం చేసి చంపేసినా ప్రభుత్వం ఇంతవరకూ ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఈ ప్రభుత్వంలో ఆడపిల్లలకు రక్షణ లేదా అని ఆరోపించారు. దిసా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి మహిళలకు న్యాయం చేస్తామన్న వైసిపి ప్రభుత్వం హత్య జరిగి పది రోజులు కావస్తున్నా ఎలాంటి చర్యలు లేవని అన్నారు. పాత బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు గుండా నినాదాలు చేస్తూ శాంతి విగ్రహానికి వినతిపత్రం అందించారు. వైసీపీలో మహిళలకు రక్షణ లేదు అనడానికి భవ్య శ్రీ హత్య రుజువు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు జరజాపు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు..

గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను ఆర్‌డివో పరిశీలన

మరింత వేగవంతం చేయాలని సూచన

విశాలాంధ్ర-జామి: విశాఖనుంచి రాయపూర్‌కు నిర్మాణం చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనులను ఆర్‌డివో ఎంవి. సూర్యకళ గురు వారం జామిలో పరిశీలించారు. రహదారి నిర్మాణం పనులను ఏమేరకు చేసారో ఆమె స్వయంగా తనిఖీ చేసారు. పనులను వివరాల ను నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఆర్‌డివోకు వివరించారు. రహదారి నిర్మాణంకు సంభందించి ఏమైనా భూముల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయా అని స్థానిక తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పనుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్డీవో పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న రైతుల ఈకెవైసీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతీ రైతు తప్పునిసరిగా ఈకెవైసీ చేయించు కోవాలని సూచించారు. ఈసందర్బంగా పలువురు రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈపరిశీలనలో ఆర్‌డివో వెంట తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్, రీసర్వే డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీదేవి స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గణపతి నిమజ్జనోత్సవాలు

విశాలాంధ్ర-వంగర : మండలంలో కె.కొత్త వలస గ్రామంలో గణపతి నిమజ్జనొత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు.గురు వారం నాడు సాయంకాలం నుంచి రాత్రి వరకూ మహిళలు డాన్సులు బాజా బజంత్రీలుతో వీది,వీదిన ఆవినాయకుని తిప్పుతూ ఎంతో భక్తిశ్రద్దలతో గ్రామమంతాతిప్పారు.ఈ వేడుకలన్నీ ఒక ఎత్తు అయితే వినాయక చవితి ఉత్సవాలు మరో ఎత్తుగా ను అందులోనూ గణపతి నిమజ్జనోత్సవం అంటే చాలు చిన్నపిల్లలు నుంచి పండు ముసలి వరకు డాన్సులు,ఎంతో ఉత్సాహంతో అతి వైభవంగా గ్రామంచిన్నపిల్లలు నుంచి పండు ముసలి వరకు డాన్సులు,ఎంతో ఉత్సాహంగా అతి వైభవంగా గ్రామం మంతా పాల్గొన్నారు. డీజే పాటలు, డ్రమ్స్, డప్పు వాయిద్యాలతో ఎంతో సందడిగా వినాయకుని శోభయాత్రనిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమం గ్రామ యువత,పెద్దలు సమక్షంలో జరిపారు.

నేడు వైయస్ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయం

జిల్లా రవాణా అధికారి మల్లిఖార్జున రెడ్డి సూచన

విశాలాంధ్ర-పార్వతీపురం : వైయస్ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయ కార్యక్రమం శుక్రవారం జరుగు తుందని జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జున రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాహన మిత్ర పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో ప్రారభిస్తున్నారని తెలిపారు. వాహన మిత్ర పథకం క్రింద 2023-2024వ సంవత్సరానికి సంబంధించి పది వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మరమ్మతులు, ఇతర అవసరాలకు సంబంధించిన ఖర్చుల కోసం స్వీయ-యాజమాన్యమైన ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్, ఎండియులకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. వర్చ్యువల్ విధానంలో నిర్వహిస్తున్న వాహన మిత్ర కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానికంగా హాజరు కావడం జరుతుందని చెప్పారు. జిల్లాలో 2021- 22 ఆర్థిక సంవత్సరంలో 4,371 మందికి రూ.4.37 కోట్లు, 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో 4,564 మందికి రూ.4.56 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని వివరించారు. పార్వతీపురం నియోజకవర్గంలో 1,403 మంది, సాలూరు నియోజకవర్గంలో 922 మంది, కురుపాం నియోజకవర్గంలో 1,158 మంది, పాలకొండ నియోజకవర్గంలో 1,081 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. 4,059 ఆటో రిక్షాలు, 33 టాక్సీ కాబ్ లు, 245 మోటార్ కాబ్ లు, 103 మాక్సి కాబ్ లు, 124 ఎండియులు ఇందులో ఉన్నాయని తెలిపారు.

ముస్లిం సోదరులకు ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బెలగాం : ఎపి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా గురువారం పార్వతీపురం పట్టణంలో ఉన్నటువంటి ముస్లిం మత పెద్దలను ముస్లిం కుటుంబాలను ప్రత్యేకంగా కలసి వారికి మిలాద్ ఉన్ నభి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారు నిర్వహించే ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో 5% రిజర్వేషన్ కల్పించి ప్రత్యేక గుర్తింపు ఇచ్చిన విషయాన్ని ఒకసారి గుర్తు చేశారు. అదే విధంగా రాజశేఖర రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీ వారికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి కుటుంబాలలో ఆనందాన్ని నింపి, మైనారిటీ కుటుంబాలకు షాదీ తోఫా పథకం క్రింద ఒక లక్ష రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన ప్రియతమ నాయకుడు, మహానేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందనుటలో ఎటువంటి అతిశ యోక్తి లేదన్నారు. రాబోయే రోజుల్లో వారే ముఖ్యమంత్రిగా ఉండే విధంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జగనన్నే మరలా ముఖ్యమంత్రి అయ్యే విధంగా ఈ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు మత పెద్దలు, ముస్లిం సోదరులు, పలువురు కౌన్సిలర్లు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్నభీ వేడుకలు

కురుపాం: మిలాద్ ఉన్ నభీ ,మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు స్థానిక జామియా మశీద్ కమిటీ ఘనంగా నిర్వహించారు. గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురష్కరించుకుని కురుపాం జామియా మశీద్ కమిటీ ముస్లిం మత గురువు షేక్ సర్దార్ మాలీం ఆద్వర్యంలో పుర వీదులలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మహమ్మద్ ప్రవక్త ఆదర్శ బావాలు కొనియాడారు. ఈకార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ ,ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ ,మండల కోఆప్షన్ మెంబర్ షేక్ జీలానీ ,ముస్లిం మహిళలు, యువత పాల్గొన్నారు.

నేడు సూడిగాంలో బాబు కోసం ..

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని సూడిగాం గ్రామంలో శుక్రవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ మేము సైతం బాబుకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ నాయకులు గౌరజాన చంద్రమౌళి తెలిపారు. ఈ దీక్ష శిభిరంకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ శాసన మండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్, నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయచంద్ర , మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తదితర పెద్దలు హాజరవుతారన్నారు.

రాబీస్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

విశాలాంధ్ర-బెలగాం : రాబీస్ వ్యాధి పట్ల అవగాహన అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు అన్నారు. ప్రపంచ రాబీస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. వాగ్దేవి అధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు, కుక్కలను పట్టే వారికి, కుక్క కాటుతో వచ్చిన రోగులకు ఎ.ఆర్.వి ఇంజెక్షన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జగన్నాధరావు మాట్లాడుతూ ప్రజలకు కుక్కకాటు వల్ల వచ్చే రాబీస్ వ్యాధి గురించి అవగాహన ఉండాలని, కుక్క కాటు వేసిన వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అవసరమైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వాగ్దేవి మాట్లాడుతూ కుక్క కాటుకు ఎటువంటి నాటు వైద్యం తీసుకోరాదని అన్నారు. వైద్యం తీసుకోవడంలో అలసత్వం ఉండకూడకూడదని, రాబీస్ వ్యాధి ప్రాణాంతకమని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్విలియేన్స్ అధికారి డా. నవీన్ కుమార్, ఎపి ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, ఏనిమల్ బైట్ క్లినిక్ సభ్యులు పాల్గొన్నారు.

సమన్వయంతో అందరిని కలుపుకొని పనిచేస్తా

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: నియోజక వర్గంలోని వైఎస్సార్సీపీ నేతలను , ప్రజా ప్రతినిదులని, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీబలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, 2024 సాదారణ ఎన్నికలలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేయడమే మనందరి ప్రదానలక్ష్యమని పార్వతీపురం ఎమ్మెల్యే అలజింగి ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.గురువారం సాయంత్రం మాజీఎమ్మెల్యే సవరపు జయమణి ఇంటికివెళ్లి ఆమెతో కొంతసమయం మాట్లాడారు. గత కొద్దికాలంగా వారిద్దరిమధ్య సమన్వయము లేకపోవడం తెలిసిందే. దీంతో ఉత్తరాంధ్ర జిల్లాలపార్టీ రీజనల్ కో- ఆర్డినేటర్, రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ ఈనెల 30న నియోజకవర్గ మీటింగ్ నిర్వహిస్తున్నారని, ఆసమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని జయమణిని కోరారు. ఇంతవరకు ఎస్సీ కమీషన్ సభ్యులుగా ఉన్నందున పార్టీ సమావేశానికి పిలవడం జరగలేదని, ఇకనుండి పార్టీఅధిష్టానం ఆదేశాలు, సూచనలు మేరకు ప్రతీ కార్యక్రమానికి,సమావేశానికి పిలుస్తానని ఆయన అన్నారు.అంతా కలిసికట్టుగా ఉండి సమన్వయంతోఉండి పనిచేద్దామని తెలిపారు.నియోజక వర్గంలో రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయం తథ్యమని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి పోల ఈశ్వర నారాయణ,ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు నాయుడి, జెడ్పీటీసీ మామిడి బాబ్జి , చినబోగిలి సర్పంచ్ శ్రీనివాసరావు, వై.గోపాల్ లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జోగారావును మాజీ ఎమ్మెల్యే జయమణి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే జోగారావు మాజీ ఎమ్మెల్యే జయమణి ఇంటికివెళ్లి కలిసి మాట్లాడటం నియోజకవర్గంలో రాజకీయ విశ్లేషకులు రక రకాలుగా మాట్లాడుకోవడం గమనార్హం.

అసాంఘిక కార్యకలాపాలపై దాడులు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లాలో పలు ప్రాంతాల్లో అసాంఘిక కార్య కలాపాలపై పోలీసులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు తనిఖీల్లో భాగంగా దాడులు నిర్వహించి, 3 కేసులు నమోదు చేయడంతో పాటు ముగ్గురిని అరెస్టు చేసి, 1.26 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యం స్వాధీనం చేసుకున్నారు. అలాంటి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై 43 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 30 కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి ప్రజలు, వాహనదారులకు రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ఈ-చలనాలుగా విధించారు. ప్రజలకు దిశా ఎస్ ఓఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లాలో డ్రైవ్ చేపట్టి, దిశ యాప్ నుడౌన్లోడ్, చేసి రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో జిల్లాలో వినాయక మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, మత విద్వేషాలు జరగకుండాను, నిమర్జనం జరిగే ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా సంబంధిత పోలీసు అధికారులు భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

పెదభోగిలి మేజర్ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పెదభోగిలి గ్రామంలో 20లక్షల రూపాయలతో చేస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ కాలువలు, రోడ్లు నిర్మాణంను పరిశీలించారు.

విశాలాంధ్ర-సీతానగరం:మండలంలోని పెదబోగిలి మేజర్ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.గురువారం సాయంత్రం ఆయన ఆయా వీదుల్లో తిరిగిన సమయంలో ప్రజలు అడిగిన పలు పనులకు ఆమోదం తెలిపి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గ అభివృద్ధికి, అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇల్లు, ఇళ్ళ స్థలాల మంజూరు చేస్తానని చెప్పారు. రెల్లి వీధి, ఎస్సీ వీదులు, బిసి వీదులు అన్నీ తిరిగి వారందరిని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తానని చెప్పారు.ఆయనతో పాటు మండల, గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెదభోగిలి గ్రామానికి చెందిన ఇజ్జాడ సింహాచలం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె పి నాయుడు,సవరపుగోపి నివాసాలకు వెళ్లి వారిని పరామర్శ చేశారు.సీతానగరం సచివాలయం కో ఆర్డినేటర్ ఆర్వీ కిషోర్ ను పరామర్శ చేసి త్వరగా కోలుకోవాలని కోరారు.

వైభవంగా వినాయక చవితి అనుపు మహోత్సవం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి నవరాత్రి వేడుకలను గురువారంతో ముగిసినట్టు ఎస్ఐ నీలకంఠం తెలిపారు.గురువారం మండలంలో అత్యంత పెద్దదైన వినాయకుడు వెలమవారివీదిలో వినాయకుడుకు పేరున్న సంగతి తెలిసిందే.గురువారం సీతానగరం వెలమ వారి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐదువేల మందికి అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వినాయకుణ్ణి దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.నవరాత్రులు పూర్తవ్వడంతో సాయత్రం వినాయకుడు ఊరేగింపును బొబ్బిలి యువరాజు బేబీనాయన ప్రారంభం చేయగా ఈకార్యక్రమంలో వినాయక చవితి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెలికాని వెంకట గోపాల కృష్ణ, ఎస్ కన్నారావు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.కమిటీ సభ్యులు,స్తానిక ప్రజలు,మహిళలు,యువత, భక్తులు మేళతాళాలతో,నృత్యాలతో, పెద్దఎత్తున టపాసులతో, విద్యుత్ అలంకరణలో, పలువేషాలతో అర్ధరాత్రివరకు ఊరేగించి స్తానిక సువర్ణముఖి నదిలో నిమజ్జనంచేశారు. ఎస్ఐ నీలకంఠం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.మండలంలోని 35గ్రామ పంచాయతీలో జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, సబ్ డివిజన్ పోలీస్ అధికారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశాలు, సూచనలు, సలహాలను పాటిస్తూ మండలంలో ప్రశాంతంగా వినాయక చవితి నవరాత్రి వేడుకలు ముగిసినట్టు ఎస్ ఐ నీలకంఠం తెలిపారు. తమకు సహకారాన్ని అందించి, పోలీస్ విభాగం సూచనలు సలహాలను పాటిస్తూ మండలంలో ప్రశాంతంగా నిర్వహించిన ఆయా గ్రామాల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబును తక్షణమే విడుదలచేయాలి...

- అక్రమఅరెస్టుకు నిరసనగా కాశాపేటలో మత్స్యకారులు సంఘీభావం

- దీక్షలో పాల్గొన్న పార్వతీపురం, బొబ్బిలి ఇంచార్జిలు విజయ్ చంద్ర, బేబీనాయనలు

విశాలాంధ్ర-సీతానగరం : బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటంకోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలలో భాగంగా గురువారంనాడు నియోజక వర్గంలోని టీడీపీనేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన సైనికులు పెద్దఎత్తున పాల్గొని మండలంలోని కాసాపేట గ్రామంలో రాష్ట్రీయ రహదారిపై రిలే నిరాహారదీక్షను చేపట్టారు.ముందుగా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వారంతా పెద్దఎత్తున నినాదాలు చేశారు. మత్స్యకారులతో కలసి వారివలలు పట్టుకొని టీడీపీ అధినేత చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటించారు. రాష్ట్ర రహదారిపై ఎదురుగా రిలే నిరాహారదీక్షల శిబిరంలో వారంతా కూర్చున్నారు. వారికి పూలదండలను టీడీపి కండువాలని మండల టీడీపి నాయకులు, గ్రామ నాయకులు వేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర,బొబ్బిలిటీడీపి ఇంచార్జి, మాజీ మున్సిపల్ చైర్మన్ బేబీనాయనలు మాట్లాడుతూ 45డిగ్రీల ఎండను సైతం లెక్కచేయక వైఎస్సార్సీపీ ప్రభుత్వ తీరును, సీఎం జగన్ తీరుపై అన్ని వర్గాల వారు మండిపడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని అన్నిచోట్ల అన్నివర్గాలవారు పాల్గొంటూ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తుతున్నారని తెలిపారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఈరిలే నిరాహారదీక్షలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. వారంతా మాట్లాడుతూ అక్రమ అరెస్టును ఖండిస్తూ తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జనసేన నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు పలకడం గమనార్హం. మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు అరెస్టు తీరును అన్ని వర్గాల ప్రజలు చూసారని, త్వరలోనే బుద్ధి చెబుతారని తెలిపారు. రానున్న ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విజయం కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు రౌతు వేణు గోపాల్, పోల సత్యనారాయణ (పిఎస్ఎన్)పార్వతీపురం నాయకులు గొట్టాపు వెంకటనాయుడు,బార్నాల సీతారాం, కోరాడ నారాయణరావు, బోను దేవిచంద్రమౌళి, మండలటీడీపీ నేతలు సాల హరిగోపాల్, తేలు చంద్రశేఖర్, తేలు తిరుపతిరావు, తేరేజమ్మ,, సబ్బాన శ్రీను, పెంట సత్యంనాయుడు,లక్ష్మణరావు, పారి నాయుడు, సింహాచలం, సతీష్, పెంట సురేష్, బొత్స వెంకటనాయుడు, భీమశంకర్, సూర్యనారాయణ, రామక్రిష్ణనాయుడు, భాస్కరరావు, గుంప స్వామి, జగన్నాధం, శంకరరావు, బుడితి శ్రీరాములు, కోరాడ నారాయణ రావు, గొర్లి చంద్రమౌళి, ఎన్ చంటి, కొండలరావు పెంట ఉమాతోపాటు మండల, గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భగత్‌సింగ్, జాషువాలకు ఏఐవైఎఫ్ ఘన నివాళులు

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం బీసీ హాస్టల్ నందు విద్యార్థి యువజన సమక్షంలో భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు ఉద్యమకారుడు ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి విప్లవం వర్ధిల్లాలి అని నినాదంతో యువతను ప్రజలను చైతన్యపరిచారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించి 23 ఏళ్ల వయసులో మన దేశం కోసం సాహిద్ భగత్ సింగ్, రాజుగురు, సుకదేవ్ లను ఉరికంబాలు ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మతోన్మాద దాడులు అరికట్టేందుకు యువత నడుం బిగించాలన్నారు. ఇప్పటికైనా విద్యార్థి యువజన మేధావు లంతా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ ఎ.శ్రీనివాసరావు ,నర్సీపట్నం డివిజన్ నాయకులు సి. హెచ్ భరత్ కుమార్, గణేష్ శ్రావణ్ వరహాలు బాబు నూకరాజు సత్యదేవ తదితరులు పాల్గొన్నారు.

రాబీస్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

విశాలాంధ్ర-పార్వతీపురం: రాబీస్ వ్యాధి పట్ల అవగాహన అవసర మని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు అన్నారు. ప్రపంచ రాబీస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి.వాగ్దేవి అధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. కార్మికులకు, కుక్కలను పట్టే వారికి, కుక్క కాటుతో వచ్చిన రోగులకు ఏ.ఆర్.వి ఇంజెక్షన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రజలకు కుక్కకాటు వల్ల వచ్చే రాబీస్ వ్యాధి గురించి అవగాహన ఉండాలని, కుక్క కాటు వేసిన వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అవసరమైన వైద్యం చేయించు కోవాలని ఆయన సూచించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి మాట్లాడుతూ కుక్క కాటుకు ఎటువంటి నాటు వైద్యం తీసుకోరాదన్నారు. వైద్యం తీసుకోవడంలో అలసత్వం ఉండకూడకూడదని, రాబీస్ వ్యాధి ప్రాణాంతకం అనిసూచించారు. ఈకార్యక్రమం లో జిల్లా సర్విలియేన్స్ అధికారి డా.నవీన్ కుమార్, ఏపి ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆర్.ఎస్ కిషోర్, ఏనిమల్ బైట్ క్లినిక్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు వై.యస్.ఆర్ వాహన మిత్ర ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పార్వతీపురం: వై.యస్.ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయ కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి సి మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. వాహన మిత్ర పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో ప్రారభిస్తున్నారని తెలిపారు. వాహన మిత్ర పథకం క్రింద 2023-2024వ సంవత్సరానికి సంబంధించి పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మరమ్మతులు,ఇతర అవసరాలకు సంబంధించిన ఖర్చుల కోసం స్వీయ-యాజమాన్యమైన ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్, యండియు లకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో 2021 - 22 ఆర్థిక సంవత్సరంలో 4371 మందికి రూ.4.37 కోట్లు, 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో 4564 మందికి రూ.4.56 కోట్లు ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. పార్వతీపురం నియోజకవర్గంలో 1403 మంది, సాలూరు నియోజకవర్గంలో 922 మంది, కురుపాం నియోజకవర్గంలో 1158 మంది, పాలకొండ నియోజకవర్గంలో 1081 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని ఆయన చెప్పారు.